ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 204 ఆదివారం 17 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం కేజ్రీవాల్‌కు ఊరట...బెయిల్ మంజూరు.



**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ మార్చి 16:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ సెగలు రేపుతోంది. ఇప్పటికే పలువురిని అదుపులోకి తీసుకున్న ఈడీ అధికారులు.. తాజాగా ఎమ్మెల్సీ కవితను కూడా అరెస్టుచేశారు. ఇవాళ కోర్టులో హాజరుపర్చనున్నారు. ఈ క్రమంలోనే ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు శనివారం కోర్టు నుంచి ఊరట లభించింది. రౌస్ అవెన్యూ కోర్టుకు శనివారం కేజ్రీవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వాదోపవాదాల తర్వాత ధర్మాసనం కేజ్రీవాల్ కు బెయిల్ మంజూరు చేసింది. రూ.లక్ష పూచీకత్తు, రూ.15 వేలు బాండ్‌పై రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా.. ఇదే కేసులో గతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరుకావాలని కేజ్రీవాల్‌కు 8 సార్లు సమన్లు ??జారీ చేసింది. అయినప్పటికీ.. ఒక్కసారి కేజ్రీవాల్ విచారణకు హాజరుకాలేదు. ఈ క్రమంలో కేజ్రీవాల్ విచారణకు సహకరించడంలేదని కోర్టుకు ఈడీ ఫిర్యాదు చేసింది. ఈడీ ఫిర్యాదుతో కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు జారీ చేయడంతో.. విచారణకు హాజరు కాగా.. కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# బిజెపి అంటే.? బాబు, జగన్, పవన్..!

**- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



2లో

## ఏపీ మహిళా కమిషన్ చైర్మన్‌గా గజ్జల లక్ష్మి నియామకం



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి16:** ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ గా గజ్జల లక్ష్మిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఇటీవల ఏపీ మహిళా కమిషన్ ఛైర్పర్సన్ పదవికి వాసిరెడ్డి పద్మ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

## ఒక్క ఛాన్స్ ప్రభుత్వానికి ఇక నో ఛాన్స్.. ప్రజాగళం వినిపించే రోజు వచ్చింది



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 16:** ఏపీ ఎన్నికల్లో సీఎం జగన్ కు దిమ్మతిరిగే ఫలితం వస్తుందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఉన్మాదుల నుంచి స్వాతంత్ర్యం వచ్చినంత ఆనందంగా ఏపీ ప్రజలు పండుగ చేసుకుంటున్నారని చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. షెడ్యూల్ విడుదల అయిందని తెలయగానే, రాష్ట్ర ప్రజలు ఆనందంగా రోడ్లపైకి వస్తున్నారని చెప్పారు. 5 ఏళ్లుగా 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలు ఎదురు చూసింది ఈ రోజు కోసమే అంటూ ఎన్నికల షెడ్యూల్ పై చంద్రబాబు తనదైన శైలిలో స్పందించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చింది, జగన్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందని.. ఇక మిగిలింది పోలింగే అన్నారు. ఒక్క చాన్స్ ప్రభుత్వానికి ఇక నో చాన్స్ అని ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజాగళం వినిపించే రోజు వచ్చిందన్నారు. నవశకం వైపు ప్రయాణంలో తొలి అడుగుకు స్వాగతం పలుకుదాం.. ఇక రాష్ట్రానికి అన్నీ మంచి రోజులే అని చంద్రబాబు పేర్కొన్నారు. విజయవాడ లబ్బీపేటలోని ఎస్.ఎస్. కన్వెన్షన్ హాలులో టీడీపీ లీగస్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సార్వత్రిక ఎన్నికల సమ్మిట్ లో చంద్రబాబు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జూనియర్ న్యాయవాదులకు న్యాయమిత్ర పేరుతో నెలకు రూ.7 వేలు గౌరవ వేతనం ఇస్తామన్నారు. లా నేస్తం పేరుతో సీఎం జగన్ కేవలం 2,670 మందికే గౌరవ వేతనం ఇచ్చారని, తమ ప్రభుత్వంలో 3,500

వివరాలు 2లో

# మోగిన సార్వత్రిక ఎన్నికల నగారా..!




**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ మార్చి 16:**

దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది ఎన్నికల కమిషన్. ఏపీలో మే 13న ఎన్నికలు నిర్వహించనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు.కొద్ది సేపటి క్రితం ఎలక్షన్ కమీషన్ షెడ్యూల్‌ని విడుదతల చేసింది. 2024 మార్చి 16న ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రెస్ నోట్, ప్రకటన రిలీజ్ చేస్తూ.. ఏప్రిల్ 18న అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలియజేశారు. నామినేషన్ల స్వీకరణ ఏప్రిల్ 15గా చెప్పారు. ఇక 26 ఏప్రిల్ న నామినేషన్ల స్క్రూనిటీ జరగనుంది. అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఏప్రిల్ 29గా ప్రకటించింది.ఎలక్షన్ షెడ్యూల్ రావడంతో నేటి నుంచే ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చినట్లు తెలియజేశారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఈ కోడ్ వర్తించనుండగా, రాజకీయ పార్టీలు, నేతలు తప్పనిసరిగా ఎలక్షన్ కోడ్ పాటించాల్సి ఉంటుంది. ఇది ఎవరైన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. నామినేషన్ల ప్రారంభం - ఏప్రిల్ 18న కాగా, నామినేషన్ల చివరి తేదీ - ఏప్రిల్ 25, నామినేషన్ల పరిశీలన - ఏప్రిల్ 26, నామినేషన్ల ఉపసంహరణ - ఏప్రిల్ 29, పోలింగ్ తేదీ - మే 13, ఎన్నికల ఫలితాలు - జూన్ 4గా తెలియజేశారు.ఏపీలో గత అసెంబ్లీ ఎన్నికలు 2019లో జరిగాయి. ఆ ఎన్నికలలో టీడీపీ, జనసేన పొత్తులేదు. దీంతో వైసీపీ ఘన విజయం సాధించగా టీడీపీ ప్రతిపక్షానికి పరిమితమైన విషయం మనకు తెలిసిందే. భారీ మెజార్టీ వైసీపీకి రాగా వాళ్లు ఐదు ఏళ్లు పని చేశారు. అయితే ఈ సారి కూడా జగన్ గెలుస్తాడని గట్టిగా చెబుతున్నారు. మరోవైపు టీడీపీ–జనసేన– బీజేపీ పొత్తులో ఉండగా, మా ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని అంటున్నారు. టీడీపీ జనసేన బీజేపీలతో కూడిన కూటమి గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న నేపథ్యంలో ఈ ఏడాది జరిగే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలు వాడీ వేడీగా సాగనున్నాయి.

# సామాజిక న్యాయానికి పెద్దపీట వేశాం..!




**ఆంధ్ర ప్రగతి/కడప మార్చి 16:** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏపీలో వైసీపీ అసెంబ్లీ మరియు పార్లమెంట్ జాబితాను ప్రకటించింది. ఈ మేరకు 175 శాసన సభ నియోజకవర్గాలతో పాటు 24 లోక్ సభా స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన వైసీపీ అధిష్టానం అనకాపల్లి ఎంపీ స్థానాన్ని ప్రస్తుతానికి పెండింగ్ లో పెట్టింది.వైఎస్ఆర్ జిల్లా ఇడుపులపాయలోని దివంగత నేత వైఎస్ఆర్ ఘాట్ వద్ద అభ్యర్థుల ప్రకటన జరిగింది.వైసీపీ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశారు సీఎం జగన్. ఏపీ రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ జరగని విధంగా 50 శాతం స్థానాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించారు. రాష్ట్రంలో మహిళా సాధికారతతో పాటు సామాజిక న్యాయాన్ని వైసీపీ చేసి చూపిందనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. ఈ తరహాలోనే రాబోయే రోజుల్లో మరింతగా సామాజిక న్యాయాన్ని అందిస్తామని సీఎం జగన్ తెలిపారు.ప్రజల మీద నమ్మకంతో మార్పులు - చేర్పులు చేశామన్న సీఎం జగన్ టికెట్ రాని వారికి రానున్న కాలంలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.మొత్తం 25 పార్లమెంట్ నియోజకవర్గాలుండగా వీటిలో ఎస్సీలకు నాలుగు, ఎస్టీలకు ఒకటి, బీసీలకు పదకొండు, ఓసీలకు 9 సీట్లను వైసీపీ కేటాయించింది. అదేవిధంగా అసెంబ్లీ,

వివరాలు 2లో

# దొంగ ఓట్ల కోసం వైసిపి కుట్ర

**- నేడు ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్న మోడీ - బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి వెల్లడి**



**ఆంధ్ర ప్రగతి/విజయవాడ,మార్చి 16:** రాబోయే ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించుకోవడానికి వైసీపీ కుట్ర పన్నుతోందని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఆదివారం ఎన్నికల శంఖారావాన్ని ప్రధాని మోదీ ప్రారంభించబోతున్నారని పురందేశ్వరి తెలిపారు. శనివారం నాడు బీజేపీ కార్యాలయంలో పురందేశ్వరి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు ప్రతి ఒక్కరూ బీజేపీ పట్ల ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ఇతర పార్టీలో సమర్థవంతంగా పనిచేసిన వారు తమ పార్టీకి ఆకర్షితులై చేరుతున్నారని అన్నారు. ఏపీలో వైసీపీ పాలనలో అవినీతి బాగా పెరిగిపోయిందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగుతుందన్నారు. మూడు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి సీఎం జగన్‌రెడ్డి పాలిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఇక ఎన్నికలకు అడుగుపెట్టినట్లేనని చెప్పారు. జగన్ దుష్టపాలనకు చరమగీతం పాడాల్సిన బాధ్యత ప్రతి ఆంధ్రుడిపై ఉందని చెప్పారు. దొంగ ఓట్లు వేయించుకోవడానికి వైసీపీ సమయాత్తం అవుతుందన్నారు. వై నాట్ 175 అంటే దొంగ ఓట్లతో గెలుద్దామనే జగన్ ధీమాగా ఉన్నారని చెప్పారు. డీఎస్సీ పరీక్షలో పది లక్షల మంది ఎన్నికల్లో పాల్గొనకుండా ఉండాలనే ఎన్నికల సమయంలో పరీక్షలు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ సంఖ్య పెంచింది జగనే అని ధ్వజమెత్తారు. దుష్ట ఆలోచన కలిగిన ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. రోడ్లన్నీ గతుకుల మయం అయ్యాయని చెప్పారు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీ పొత్తును ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. తమ అభ్యర్థులకు సంబంధించి అధిష్ఠానం త్వరలోనే ప్రకటిస్తుందని వివరించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

ఆదివారం 17 మార్చి 2024

# ఒక్క ఛాన్స్ ప్రభుత్వానికి ఇక నో ఛాన్స్.. ప్రజాగళం వినిపించే రోజు వచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

మంది వరకు పెంచిన వేతనం ఇస్తామని భరోసా ఇచ్చారు. లాయర్లకు కార్పస్ ఫండ్ కింద రూ.100 కోట్లు కేటాయిస్తామన్నారు.ద'ఏపీలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులతో లీగల్ సెల్ వర్క్ షాప్ లు పెట్టుకోవాల్సి వస్తోంది. నా నామినేషన్ ను కార్యకర్తలు, న్యాయవాదులే వేసేవారు. కేవలం డిక్లరేషన్ పత్రంపైనే నేను సంతకం చేసేవాడిని. కానీ నేడు నాపై ఎన్నికేసులు ఎన్నాయో ముందుగానే డీజీపీని, అధికారులను లేఖల ద్వారా అడిగే పరిస్థితులున్నాయి. మనం అడగకపోతే ఎప్పుడు దొంగ కేసులు పెట్టారో తెలియదు. నామినేషన్ వేయాలనుకునే ప్రతి అభ్యర్థి తనపై ఎన్ని కేసులు ఎన్నాయో చెప్పండి అని అడుక్కునే పరిస్థితి. శాసన, కార్యనిర్వహక, మీడియా గాడి తప్పితే మళ్లీ గాడిలో పెట్టేది న్యాయ వ్యవస్థే. న్యాయ వ్యవస్థ లేకుండా మనం ఇక్కడ ఉండేవాళ్లం కాదు. నాతో పాటు మా లాయర్లు కూడా నిద్రలేని రాత్రులు గడిపారు. ప్రతి శుక్రవారం రాష్ట్రంలో ప్రొక్లెయిన్లు వస్తాయి. ఇల్లీగల్ కస్టడీకి కూడా తీసుకున్నారు' అని చంద్రబాబు తెలిపారు. కేంద్రం, రాష్ట్రంలో వచ్చేది ఎన్డీయే ప్రభుత్వాలే 'లాయర్లపై దాడులు జరగడం గతంలో చూడలేదు. కానీ ఇప్పుడు చూశాను. వారే కోర్టుకు వెళ్లి దాడులు జరుగుతున్నాయని చెప్పుకునే పరిస్థితి. నామినేషన్లు వేయడానికి కూడా వీల్లేని పరిస్థితిని స్థానిక సంస్థల ఎన్నికల నుంచి చూస్తున్నాం. బెదిరింపులు, భయపెట్టడాలు, నామినేషన్ వేయడానికి అవసరమైన సర్టిఫికేట్లు కూడా ఇవ్వనీయరు. అన్నీ దాటుకుని నామినేషన్ వేస్తే స్క్రూటినీలో తొలగిస్తారు. దాన్ని దాటుకుని వెళ్తే ఫలితాలు వారికి అనుకూలంగా వేసుకుని గెలిచిన వాళ్లను ఓడగొడతారు. రక్షణ కోసం కేంద్ర సాయాన్ని కోరే పరిస్థితి ఏర్పడింది. తిరుపతి ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లు ఇష్టానుసారంగా వేసుకున్నారు.ఆదివారం ప్రధానితో ప్రజాగళం సభను చిలకలూరిపేటలో నిర్వహిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు రాబోతున్నయి. ఈ రోజు వరకు ఒక ఎత్తు... ఇప్పటి నుంచి ఒక ఎత్తు. రోడ్ల పైకి వచ్చిన వాళ్లకు పథకాలు కట్ చేయడం కాదు. ప్రజలే జగన్ కు ఇక పవర్ కట్ చేస్తారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి వెళ్తున్నాయి. కేంద్రంలో 400 లోక్ సభ సీట్లు పైచిలుకుతో కేంద్రంలో ఎన్డీయే, రాష్ట్రంలో ఎప్పుడూ లేని మెజారిటీతో గెలువబోన్నాం. దేశం 2047 విజన్ తో దూసుకుపోతుంటే... రాష్ట్రాన్ని రాతియుగం వైపు తీసుకెళు తున్నారు. రాష్ట్రాన్ని కాపాడటం మా మూడు పార్టీల బాధ్యతే కాదు.. ప్రతి ఒక్కరి బాధ్యత.ఐదేళ్లు ఒక ఎత్తు... రాబోయే 57 రోజులు ఎక ఎత్తు. రాజకీయాలు, మతం, ప్రాంతం కాదు...పిల్లల భవిష్యత్ బాగుండాలంటే దుర్మార్గ పాలనను అంతం చేయాలి. లాయర్లకు కూడా ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు. లాయర్లకు కూడా స్వయర్ణయుగం చూపించే పాలన తీసుకొస్తాం. మెడికల్ క్లెయిమ్, బీమాకు ప్రీమియం కట్టాలి...రూ.5 లక్షల దాకా మెడికల్ క్లెయిమ్, రూ.15 లక్షల ప్రమాద బీమాకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించే బాధ్యత తీసుకుంటాం. న్యాయం కోసం పోరాడే మీకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కూడా ప్రయత్నిస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఎందుకు తెచ్చారో నాకు అర్థం కావడం లేదు. ఎన్నికల కోడ్ వచ్చింది... కాలర్ ఎగరేసుకుని ఇక బయటకు రండి. రాష్ట్రంలో ఇక ప్రకంపనలే కనబడతాయి. రాష్ట్రాన్ని కాపాడటానికి అడ్వకేట్ లు కూడా బాధ్యత తీసుకోవాలి.' అని చంద్రబాబు అన్నారు.

## సబ్ డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలుగా రాయలసీమ శకుంతల

### - శకుంతల నియామకం పట్ల పలువురు హర్షం



ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 16: ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు గా రాయలసీమ శకుంతల ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.గోరంట్ల శకుంతల రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే.. వీటితో పాటు నిరాశ్రయ మహిళల కోసం వసతి గృహాన్ని ఏర్పాటు చేసి అనేక మంది వృద్ధ మహిళలకు, ఒంటరి మహిళలకు ఆశ్రయం కల్పిస్తూ వారి రక్షణకు తోడ్పాటునందించారు.అంతే కాకుండా ఆమె లోక్ అదాలత్ మెంబర్ గాను, పోస్టల్ డిపార్ట్మెంట్లోఆర్ఐసీసీ కమిటీ మెంబర్ గా మహిళా సమస్యలపై కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాయలసీమ శకుంతల ను కర్నూలు సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు గా నియమించారు. శకుంతల నియామకం పట్ల పలు ప్రజా సంఘాలు, బీసీ సంఘాల నాయకులు హర్షం ప్రకటించారు.

## ఎపిలో మే13న ఒకేదశలో ఎన్నికలు


### - పార్లమెంట్‌తో పాటు, అసెంబ్లీ పోలింగ్
### - ఎప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల

**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ,మార్చి 16:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం తేదీలు ప్రకటించింది. సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏపీలో మే 13 న ఎన్నికల పోలింగ్ జరగనుండగా జూన్ 4 న కౌంటింగ్ జరగనుంది. ఏప్రిల్ 18న అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు ఏప్రిల్ 15 చివరి తేదీగా నిర్ణయించారు. 26 ఏప్రిల్ న నామినేషన్ల స్క్రూటినీ జరగనుంది. అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఏప్రిల్ 29గా ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికలకు సైతం తేదీలు ఖరారయ్యాయి. ఎలక్షన్ షెడ్యూల్ రావడంతో వెంటనే ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చింది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఈ కోడ్ వర్తించనుంది. రాజకీయ పార్టీలు, నేతలు ఎలక్షన్ కోడ్ ను తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# బిజెపి అంటే.? బాబు, జగన్, పవన్..!

### - తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**ఆంధ్ర ప్రగతి/విశాఖ,మార్చి 16:** బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని ఆరోపించారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. స్టీల్ ప్లాంట్ ప్రైటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖలో కాంగ్రెస్ నిర్వహించిన న్యాయ సదస్సు బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్..ఏపీలో ప్రశ్నించే గొంతులు లేవన్నారు. వైసీపీ, టీడీపీ రెండూ ఢిల్లీలో మోదీకి మద్దతిచ్చే పార్టీలే అని విమర్శించారు. ఒకప్పుడు రాష్ట్రంలోని నేతలు తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడితే.. ఇప్పుడు మాత్రం ఇక్కడి నేతలు ఢిల్లీలో రాష్ట్ర ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారని విమర్శించారు.ఏపీలో ప్రధాని మోదీని ప్రశ్నించే వారే లేరన్నారు. వైఎస్ఆర్ ఆశయాలను నెరవేర్చేవారే ఆయన నిజమైన వారసులు అన్నారు రేవంత్ రెడ్డి. షర్మిల వైఎస్ఆర్ ఆశయాల సాధన కోసం పని చేస్తున్నారని అన్నారు. ఎప్పటికైనా షర్మిల సీఎం అవుతారని చెప్పారు.ఢిల్లీ నుంచి ఎవరొచ్చినా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ పరిధి నుంచి ఇంచు కూడా కదలించలేరని స్పష్టంచేశారు. తెలుగువారి హక్కుల కోసం పోరాడదామని పిలుపునిచ్చారు. ఏపీలో సీఎం వైఎస్ జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మోదీ పక్షానే ఉన్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు



పెట్టారని మండిపడ్డారు.ప్రశ్నించే నాయకులు లేకపోవడం వల్లే ఏపీని ప్రధాని మోదీ పట్టించుకోవడంలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రానికి కావాల్సింది సాధించే నాయకత్వంలో ఏపీలో లేదన్నారు. కేంద్ర సహకారం లేకపోవడం వల్లే రాష్ట్రం విడిపోయి పదేళ్లైనా ఏపీలో రాజధాని నిర్మించుకోలేదన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదన్నారు.ఇప్పుడు విశాఖ ఉక్కు కర్మాగారం కోసం ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముందు కొచ్చారని రేవంత్ రెడ్డి తెలిపారు. అందరం కలిసి పోరాడి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరంగా కాకుండా కాపాడు కుందామన్నారు. పాలించే నాయకులు కాదు .. ప్రశ్నించే నేతలు కావాలన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డిని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్నదే వైఎస్ఆర్ ఆశయమని చెప్పారు. విశాఖ సభను చూస్తుంటే హైదరాబాద్ లో సభ జరుగుతుందా అన్నట్లు ఉందన్నారు.తెలుగు రాష్ట్రాల్లో ఒకేరోజు పోలింగ్.. జూన్ 4న ఫలితాలు..బీజేపీ అంటే బాబు, జగన్ , పవన్ అని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ ముగ్గురు నాయుకులే మోదీ బలగం మని.. కానీ ఏపీ ప్రజల కోసం పోరా డుతున్న నాయకురాలు షర్మిల అని పేర్కొన్నారు. కాంగ్రెస్ తరఫున 25 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎంపీలను గెలిపించాలని పిలుపునిచ్చారు. వారు చట్ట సభల్లో ఏపీ కోసం పోరాటం చేస్తారని చెప్పారు.ఏపీ సీఎం జగన్ పై షర్మిల ఫైర్ అయ్యారు. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం జగన్ ఎందుకు ఉద్యమం చేయలేదని నిలదీశారు. 30 వేల మంది స్టీల్ ప్లాంట్ కార్మికుల పరిస్థితేంటని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, రాజధాని కోసం కేంద్రాన్ని ఏపీలోని అధికార పక్షం, విపక్షం రెండూ కూడా ప్రశ్నించవని మండిపడ్డారు. సిద్ధం సభలకు వైఎస్ జగన్ 600 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.

# సామాజిక న్యాయానికి పెద్దపీట వేశాం..! : సీఎం జగన్

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ స్థానాలు కలిపి మొత్తం 200 సీట్లు ఉండగా వీటిలో 100 స్థానాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించడం విశేషం. 200 సీట్లలో ఎస్సీలకు 33, ఎస్టీలకు 8, బీసీలకు 59 మరియు ఓసీలకు వంద సీట్లను కేటాయించారు సీఎం జగన్. అంతేకాదు ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలకు గతంలో కంటే ఈసారి అదనంగా పదకొండు సీట్లును కేటాయించారు.2019 ఎన్నికలకు గానూ బీసీలకు మొత్తం 41 స్థానాలను కేటాయించిన వైసీపీ అధిష్టానం ఈసారి ఎన్నికల్లో బీసీలకు 48 సీట్లను కేటాయించింది. అలాగే మహిళలకు 2019లో 15 ఎమ్మెల్యే స్థానాలు ఇచ్చిన పార్టీ ఇప్పుడు మరో నాలుగు స్థానాలను పెంచింది.దాంతో పాటు 2019 లో మహిళలకు రెండు ఎంపీ స్థానాలు ఇచ్చిన హైకామండ్ ఇప్పుడు మరో సీటు కలిపి మొత్తం ముగ్గురు మహిళలకు అవకాశం ఇచ్చింది.2019 లో మైనార్టీలకు 5 ఎమ్మెల్యే స్థానాలు ఇవ్వగా.. ఈ ఎన్నికల నేపథ్యంలో మరో రెండు స్థానాలు పెంచింది. 2019 లో ఎంపీ అభ్యర్థుల్లో ఎస్సీలకు నాలుగు, బీసీలకు 12 సీట్లు ఇస్తే..ఇప్పుడు బీసీలకు అదనంగా మరో నాలుగు సీట్లను కేటాయించింది. మొత్తం మీద 2019లో మహిళలకు 15 స్థానాలను కేటాయించిన సీఎం జగన్ 2024 లో మహిళలకు 19 స్థానాలను కేటాయించడం విశేషం. అంతేకాకుండా ఎంపీ అభ్యర్థులతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థులంతా ఉన్నత విద్యావంతులే కావడం మరో విశేషంగా చెప్పుకోవచ్చు. మొత్తం 25ఎంపీ అభ్యర్థుల్లో 24 మందిని పార్టీ అధిష్టానం ప్రకటించింది.వీరిలో 88 శాతం మంది ఉన్నత విద్యావంతులేనని పేర్కొంది. 24 మంది అభ్యర్థుల్లో ఐదుగురు వైద్యులు, నలుగురు న్యాయవాదులు, ఒకరు చార్టెడ్ అకౌంటెంట్, ఒకరు మెడికల్ ప్రాక్టిషనర్ గా ఉన్నారు. మిగిలిన వారంతా గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు.ఇక 175 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల్లో సుమారు 131 మంది చదువుకున్న వారే. వీరిలో 77 శాతం మంది ఉన్నత విద్యావంతులకే సీట్లను సీఎం జగన్ కేటాయించారు.2024 ఎన్నికల బరిలో వైసీపీ నుంచి బరిలో నిలిచే అభ్యర్థుల్లో 18 మంది వైద్యులు, 15 మంది లాయర్లు, 34 మంది ఇంజినీర్లు, ఐదుగురు టీచర్లు, ఇద్దరు సివిల్ సర్వెంట్లతో పాటు ఓ జర్నలిస్ట్, ఓ రక్షణ శాఖ మాజీ ఉద్యోగి ఉన్నారు. అంతేకాకుండా 2024 ఎన్నికల నేపథ్యంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఏకంగా 14 ఎమ్మెల్యే సీట్లను కేటాయించి సీఎం జగన్ తన మార్క్ ను మరోసారి చాటుకున్నారు.అభ్యర్థుల జాబితా ప్రకటనను రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగని ఘట్టంగా అభివర్ణించవచ్చని ఏపీ ప్రజలు భావిస్తున్నారు. ఐదేళ్ల పాలనలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేవలం సీఎం జగన్ కే దక్కుతుంది. అదేవిధంగా సామాజిక న్యాయం మాటలకు పరిమితం చేయకుండా ఆచరణలో పెట్టి సాధ్యమేనని నిరూపించిన ప్రభుత్వంగా వైసీపీ సర్కార్ నిలిచిందని చెప్పుకోవచ్చు.దాదాపుగా ఖరారు అయ్యిన వైఎస్సార్సీపీ పార్టీ అభ్యర్థులు.. ఒకటి, రెండు మార్పులు తప్ప

## వైస్సార్సీపీ అభ్యర్థులు

1 ఇచ్ఛాపురం - పిరియా విజయ,2 పలాస - సీదిరి అప్పలరాజు,3 టెక్కలి - దువ్వాడ శ్రీనివాస్,4 పాతపట్నం - రెడ్డి శాంతి,5 శ్రీకాకుళం - ధర్మాన ప్రసాద రావు,6 ఆమదాలవలస - తమ్మినేని సీతారాం,7 ఎచ్చెర్ల - గొర్లె కిరణ్ కుమార్,8 నరసన్నపేట - ధర్మాన కృష్ణ దాస్,9 రాజాం - తలే రాజేష్,10 పాలకొండ - విశ్వాసరాయి కళావతి,11 కురుపాం - పుష్పశ్రీవాణి పాముల,12 పార్వతీపురం - అలజంగి జోగారావు,13 సాలూరు - పీడిక రాజన్న దొర,14 బొబ్బిలి - శంబంగి వెంకట చిన అప్పల నాయుడు,15 చీపురుపల్లి - బొత్స సత్యనారాయణ,16 గజపతినగరం - బొత్స అప్పలనరసయ్య,17 నెల్లిమర్ల - బడ్డుకొండ అప్పల నాయుడు,18 విజయనగరం - వీరభద్ర స్వామి కోలగట్ల,19 శృంగవరపుకోట - కడుబండి శ్రీనివాసరావు,20 భీమిలి - ముత్తంశెట్టి శ్రీనివాసరావు,21 విశాఖపట్నం తూర్పు - ఎంవివి సత్యనారాయణ,22 విశాఖపట్నం దక్షిణ - వాసుపల్లి గణేష్ కుమార్ ,23 విశాఖపట్నం ఉత్తరం - కేకే రాజు,24 విశాఖపట్నం పశ్చిమం -

25 గాజువాక -గుడివాడ అమర్నాథ్,26 చోడవరం - కరణం ధర్మశ్రీ,27 మాడుగుల - బూడి ముత్యాలనాయుడు,28 అరకులోయ - రేగం మత్స్య లింగం,29 పాడేరు - మత్స్యరాస విశ్వేశ్వర రాజు ,30 అనకాపల్లి - మలసాల భరత్ కుమార్ 31 పెందుర్తి - అన్నంరెడ్డి అదీప్ రాజ్,32 ఎలమంచిలి - ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు,33 పాయకరావుపేట - కంబాల జోగులు,34 నర్సీపట్నం - పెట్ల ఉమా శంకర గణేష్ 35 తుని - దాడిశెట్టి రాజా,36 ప్రత్తిపాడు (కాకినాడ) - వరుపుల సుబ్బారావు,37 పిఠాపురం - వంగా గీత,38 కాకినాడ రూరల్ - కురసాల కన్నబాబు,39 పెద్దాపురం - దవులూరి దొరబాబు,40 అనపర్తి - సూర్యనారాయణ రెడ్డి,41 కాకినాడ సిటీ - ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి,42 రామచంద్రపురం- పిల్లి సూర్యప్రకాష్,43 ముమ్మిడివరం - పొన్నాడ వెంకట సతీష్ కుమార్,44 అమలాపురం - పినిపె విశ్వరూప్,45 రాజోలు - గొల్లపల్లి సూర్యారావు,46 గన్నవరం (కోనసీమ) - విప్పర్తి వేణుగోపాల్,47 కొత్తపేట - చిర్ల జగ్గిరెడ్డి,48 మండపేట - వి.జోగేశ్వరరావు,49 రాజానగరం - జక్కంపూడి రాజా,50 రాజమండ్రి సిటీ - మార్గాని భరత్,51 రాజమండ్రి రూరల్ - చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణా,52 జగ్గంపేట - తోట నరసింహం,53 రంపచోడవరం - నాగులపల్లి ధనలక్ష్మి,54 కొవ్వూరు - తలారి వెంకట్రావ్,55 నిడదవోలు - జి. శ్రీనివాస్ నాయుడు.56 ఆచంట - చెరుకువాడ శ్రీరంగనాథ రాజు.57 పాలకొల్లు - గుడాల శ్రీహరి గోపాలరావు,58 నరసాపురం - ముదునూరి ప్రసాద రాజు,59 భీమవరం - గ్రంధి శ్రీనివాస్ 60 ఉండి - పివిఎల్ నరసింహ రాజు,61 తణుకు - కారుమూరి వెంకట నాగేశ్వరరావు,62 తాడేపల్లిగూడెం - కొట్టు సత్యనారాయణ,63 ఉంగుటూరు - పుప్పాల శ్రీనివాసరావు,64 దెందులూరు - అబ్బయ్య చౌదరి కొఠారి,65 ఏలూరు - ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్,66 గోపాలపురం - తలారి వెంకట్రావు,67 పోలవరం - తెల్లం బాలరాజు,68 చింతలపూడి - వున్నమట్ల ఎలిజా,69 తిరువూరు - కొక్కిలిగడ్డ రక్షణ నిధి,70 నూజివీడు మేకా - వెంకట ప్రతాప్ అప్పారావు,71 గన్నవరం - వల్లభనేని వంశీ ,72 గుడివాడ - కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు,73 కైకలూరు - దూలం నాగేశ్వరరావు,74 పెడన - ఉప్పల రాము,75 మచిలీపట్నం - పేర్ని కృష్ణమూర్తి,76 అవనిగడ్డ - రమేష్ బాబు సింహాద్రి,77 పామర్రు - అనిల్ కుమార్ కైలే,78 పెనమలూరు - జోగి రమేష్,79 విజయవాడ వెస్ట్ - షేక్ అసిఫ్,80 విజయవాడ సెంట్రల్ - వెల్లంపల్లి శ్రీనివాస్ ,81 విజయవాడ తూర్పు - దేవినేని అవినాష్,82 మైలవరం - సర్నాల తిరుపతి రావు,83 నందిగామ - మొండితోక జగన్ మోహన రావు,84 జగ్గయ్యపేట - ఉదయభాను సామినేని,85 పెదకూరపాడు - నంబూరు శంకరరావు,86 తాడికొండ - మేకతోటి సుచరిత,87 మంగళగిరి - కాండ్రు కమల,88 పొన్నూరు - అంబటి మురళి కృష్ణా,89 వేమూరు - వరుకూటి అశోక్ బాబు,90 రేపల్లె - డా.ఈవూరు గణేష్,91 తెనాలి - అన్నాబత్తుని శివ కుమార్,92 బాపట్ల - కోన రఘుపతి,93 ప్రత్తిపాడు - బాలసాని కిరణ్ కుమార్,94 గుంటూరు వెస్ట్ - విడదల రజిని,95 గుంటూరు తూర్పు - షాక్ నూరి ఫాతిమా,96 చిలకలూరిపేట - కావటి మనోహర్ నాయుడు 97 నరసరావుపేట -గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి,98 సత్తెనపల్లె - అంబటి రాంబాబు,99 వినుకొండ - బొల్లా బ్రహ్మ నాయుడు,100 గురజాల - కాసు మహేష్ రెడ్డి,101 మాచర్ల - రామకృష్ణా రెడ్డి పిన్నెల్లి,102 యర్రగొండపాలెం - తాటిపర్తి చంద్రశేఖర్,103 దర్శి - మద్దిశెట్టి వేణుగోపాల్,104 పర్చూరు - యడం బాలాజీ,105 అద్దంకి - పాణెం హనిమిరెడ్డి,106 చీరాల - ఆమంచి కృష్ణా మోహన్,107 సంతనూతలపాడు - మేరుగు నాగార్జున,108 ఒంగోలు - బాలినేని శ్రీనివాస రెడ్డి,109 కందుకూరు - బుర్రా మధుసూదన్ యాదవ్,110 కొండపి - ఆదిమూలపు సురేష్,111 మార్కాపురం - కుందూరు నాగార్జున రెడ్డి,112 గిద్దలూరు - అన్నా రాంబాబు,113 కనిగిరి - దద్దాల నారాయణ యాదవ్,114 కావలి - రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి,115 ఆత్మకూర్ - మేకపాటి విక్రమ్ రెడ్డి,116 కోవూరు - నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి,117 నెల్లూరు సిటీ - ఎండీ ఖలీల్ అహ్మద్,118 నెల్లూరు రూరల్ - ఆదాల ప్రభాకర్ రెడ్డి,119 సర్వేపల్లి - కాకాణి గోవర్ధన్ రెడ్డి ,120 గూడూరు - మేరిగ మురళి,121 సూళ్లూరుపేట - కిలివేటి సంజీవయ్య,122 వెంకటగిరి - నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,123 ఉదయగిరి - మేకపాటి రాజగోపాల్ రెడ్డి,124 బద్వేల్ - దాసరి సుధ,125 రాజంపేట - ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ,126 కడప - ఎస్.బి అంజద్ బాషా,127 రైల్వే కోడూరు - కొరముట్ల శ్రీనివాసులు,128 రాయచోటి - గడికోట శ్రీకాంత్ రెడ్డి 129 పులివెందుల - వైయస్ జగన్ మోహన్ రెడ్డి,130 కమలాపురం - పోచిమారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,131 జమ్మలమడుగు - మూలే సుధీర్ రెడ్డి,132 ప్రొద్దుటూరు - రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి,133 మైదుకూరు - రఘురామిరెడ్డి సెట్టిపల్లి,134 ఆళ్లగడ్డ - గంగుల బ్రిజేంద్ర రెడ్డి,135 శ్రీశైలం - శిల్పా చక్రపాణి రెడ్డి,136 నందికొట్కూరు - డా. సుధీర్ దారా ,137 కర్నూలు - ఎం డి ఇంతియాజ్ ,138 పాణ్యం - కాటసాని రాంభూపాల్ రెడ్డి,139 నంద్యాల - శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డిd,140 బనగానపల్లె - కాటసాని రామి రెడ్డి,141 డోన్ - బుగ్గన రాజేంద్రనాథ్,142 పత్తికొండ - కంగాటి శ్రీదేవి,143 కోడుమూరు - డా. సతీష్,144 ఎమ్మిగనూరు - బుట్టా రేణుక,145 మంత్రాలయం - వై బాలనాగి రెడ్డి,146 ఆదోని - వై.సాయి ప్రసాద్ రెడ్డి,147 ఆలూరు - బూసినే విరుపాక్షి,148 రాయదుర్గం - మెట్టు గోవింద రెడ్డి,149 ఉరవకొండ - వై విశ్వేశ్వర రెడ్డి,150 గుంతకల్లు - వై.వెంకటరామ రెడ్డి,151 తాడిపత్రి - కె. పెద్దా రెడ్డి,152 శింగనమల - ఎం వీరాంజనేయులు,153 అనంతపురం అర్బన్ - అనంత వెంకటరామి రెడ్డి,154 కళ్యాణదుర్గం - తలారి రంగయ్య,155 రాప్తాడు - తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి,156 మడకశిర - ఈర లక్కప్ప,157 హిందూపురం - టి.ఎన్ దీపిక ,158 పెనుకొండ - కె. వి. ఉషశ్రీ చరణ్,159 పుట్టపర్తి - దుద్దుకుంటా శ్రీధర్ రెడ్డి,160 ధర్మవరం - కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి,161 కదిరి - మక్బుల్ అహ్మద్,162 తంబళ్లపల్లె - పెద్దిరెడ్డి ద్వారకానాథ రెడ్డి,163 పీలేరు - చింతల రామచంద్రా రెడ్డి,164 మదనపల్లె - నిస్సార్ అహ్మద్,165 పుంగనూరు - పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,166 చంద్రగిరి - చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,167 తిరుపతి - భూమన అభినయ్ రెడ్డి,168 శ్రీకాళహస్తి - బియ్యపు మధుసూధన్ రెడ్డి,169 సత్యవేడు - నూకతోటి రాజేష్,170 నగరి - ఆర్.కె రోజా,171 గంగాధర నెల్లూరు - ఎం రెడ్డెప్ప,172 చిత్తూరు - ఎం విజయానంద రెడ్డి,173 పూతలపట్టు - శ్రీ డా. సునీల్ కుమార్,174 పలమనేరు - ఎన్. వెంకటే గౌడ,175 కుప్పం - కే ఆర్ జే భరత్,

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**- నంద్యాల టీడీపీ కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 16:** నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ గేటు దగ్గర ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ... దివంగత పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని, ఆనాటి మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు సుముచిత స్థానం కల్పించిందన్నారు అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు అనేక పదవులను కూడా కేటాయించిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం పనిచేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రుద్రవరంలో భూమా కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలోకి భారీ చేరికలు



**ఆంధ్ర ప్రగతి/రుద్రవరం మార్చి 16:** ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం లోని ఆర్ నాగులవరం గ్రామానికి చెందిన రుద్రవరం మండలం మాజీ ఎంపీపీ కొండ చిన్నవేమయ్య, మాజీ ఎంపీపీ దస్తగిరి దంపతులు, మాజీ ఉపసర్పంచ్ ప్రహ్లాదుడు, మాజీ ఎంపీటీసీ కాశిరెడ్డి సింగర్ అయ్యా జమాల్ రమేష్ శివారెడ్డి భూమా శంకర్ రెడ్డి లక్ష్మీదేవి వరాలు మాధారమ్మ హుస్సేనమ్మ నర్సమ్మ లతో పాటు 130 కుటుంబాలు టిడిపి పార్టీని వీడి భూమ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకుడు గంధం భాస్కర్ రెడ్డి గారు మరియు ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాక్షస పాలన నుండి ప్రజలకు విముక్తి లభిస్తుంది

**- మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 16:** రాష్ట్రంలో రాక్షస పాలన నుండి ప్రజలకు విముక్తి లభిస్తుందని మరో 45 రోజుల్లో పూర్తి స్వేచ్ఛ లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్అన్నారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదేళ్ల విధ్వంసం ప్రజా వేదిక కూల్చడం విద్వేష పాలనతో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారని , ఎస్సీ ఎస్టీకి చెందిన 28 పథకాలు , బీసీకి చెందిన 30 పథకాలు మైనార్టీలకు చెందిన 11 పథకాలు రద్దుచేసి వందలాది మందిపై మారణ హోమం సృష్టించిన జగన్ పాలనకు ముగింపు పలికే సమయం ఈరోజుతో మొదలవుతుందన్నారు . ఐదేళ్ల మేనిఫెస్టోలో 30% హామీలు కూడా అమలు చేయకుండా అన్ని వర్గాల వారిని వంచించిన జగన్ కు శాశ్వతంగా రాజకీయ సమాధి చేయడం ఖాయమన్నారు . జగన్ రెడ్డికి ఓటు వేయొద్దని రక్తం పంచుకొని పుట్టిన సొంత చెల్లెలే చెబుతుందన్నారు . తాడేపల్లి ప్యాలెస్ నుంచి కాదు ఈ రాష్ట్రం నుంచి కూడా ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు.




# ప్రజాగళం భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**- టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 16:** ఈనెల17న చిలకలూరిపేట నియోజకవర్గం లో జరగబోయే ప్రజాగళం భారీ బహిరంగసభ కి సంబంధించి సన్నాహక సమావేశం స్థానిక పద్మావతి నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు మరియు జనసేన పార్టీ సమన్వయకర్త యడవల్లి విశ్వనాథ్,1వవార్డ్ తెలుగుదేశం కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున జనసేన నాయకులు పిడతల సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్




రాజకీయాలలో చారిత్రాత్మక సంచలనం ప్రజాగళం మీటింగ్ అని రేపు చిలకలూరిపేట మండలం బొప్పూడి లో జరగబోవు సభకు నంద్యాల నియోజకవర్గ నుంచి తెలుగుదేశం మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో తరలి రావాలని పిలుపు ఇచ్చారు. అంతేకాకుండా జగన్ కు కౌన్ డౌన్ స్టార్ట్ అయిందని ఈ ప్రజలు అరాచక పాలన నుంచి విముక్తి పొందే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలుగుదేశం జనసేన ప్రభుత్వాన్ని 2024లో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి , జనసేన నాయకులు పబ్బతి రవి, గుల్లి , హరి , సందీప్, సాయి జయంత్, అమర్నాథ్, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ లబ్ధి దారులకు చెక్కుల పంపిణీ చేసినా ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 16:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శనివారం సంద్యాల నియోజకవర్గానికి సంబందించి 19 మంది లబ్ధి దారులకు 29లక్షల 79వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. లబ్దిదారుల తరుపున సీఎం జగన్మోహన్రెడ్డి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ హాజరయ్యారు.మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ...ఆరోగ్యశ్రీ పథకం క్రింద వర్తించని వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్సల కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. నేడు 19 మంది లబ్ధిదారులకు 29లక్షల 79వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికి నంద్యాల నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా 6కోట్ల69లక్షల55వేల500 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. లబ్దిదారుల తరుపున సీఎం జగన్మోహన్ రెడ్డికి , ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అడ్డగల్ల మల్లికార్జున, వైసిపి నాయకులు కానాల జగదీశ్వర్ రెడ్డి, కొత్తపల్లె బాల వెంకటరెడ్డి, చింతకుంట్ల భాస్కర్ రెడ్డి, పెద్దకూటల శివ నాగిరెడ్డి దేవనగర్ భాష ఆంధ్ర మెడికల్ రమేష్, చాబోలు మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన త్యాగధనుడు పొట్టి శ్రీ రాములు: ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 16:**తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన త్యాగధనుడు అమరజీవి పొట్టి శ్రీరాములు మనందరికి సూర్తి ప్రధాతగా నిలిచారని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. నేడు పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని నంద్యాల పట్టణం సంజీవనగర్లో ఏర్పాటు చేసిన వారి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటుగా మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ నెరవాటి శిరీష, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహనీయుడు, ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. యువతలో పొట్టి శ్రీరాములు సూర్తిని ప్రేరేపించాలని



కోరారు. అలాగే వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ స్థానాల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అలాగే నంద్యాల మున్సిపాలిటీలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన గంగిశెట్టి శ్రీధరకు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గా మేడా లక్ష్మయ్యకు అలాగే తాజాగా ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ గా నెరవాటి శిరీషకు అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ప్రత్యేకంగా ఆర్యవైశ్యుల తరుపున సీఎం జగన్ మోహన్రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అడ్డగళ్ల మల్లికార్జున, నిరవాటి రవి బెంగుమళ్ల శ్యామసుందర్ గుప్తా ఆంధ్ర మెడికల్ రమేష్ మరియు నంద్యాల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# నడిగడ్డ వాసుల రుణం తీర్చుకుంటా...:ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చ్ 16:**నంద్యాల ఎమ్మెల్యేగా తన విజయానికి కృషి చేసిన నడిగడ్డ ప్రాంతవాసుల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని తనవంతుగా శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి పేర్కొన్నారు శనివారం ఉదయం స్థానిక ఐదో వార్డులో నడిగడ్డ ప్రాంతంలో శిల్పా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్సీ ఇసాక్ భాష మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, స్థానిక వార్డు కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...నడిగడ్డ ప్రాంతంలో అత్యధికంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు జీవిస్తున్నాయని తాను ఎమ్మెల్యేగా అధికారంలోకి రావడానికి ఈ ప్రాంత వాసులు ఆ యొక్క కృషి, సహకారం, ఆశీర్వాదం ఎంతో ఉందని అన్నారు. తనవంతుగా వారి రుణం తీర్చుకునే అవకాశం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంటే టిడిపి నాయకులు



అడ్డుపడి చేపట్టకుండా చేశారన్నారు. అయితే నేడు అదే ప్రాంతంలో ఉన్న కొద్ది స్థలంలోనే నడిగడ్డ ప్రాంతవాసులందరికి సురక్షితమైన మంచినీటిని అందించేందుకు దాదాపు 3వేల లీటర్ల సామర్థ్యంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలు సాయంత్రం మూడు గంటల పాటుగా నీటి సరఫరా అందుతుందని తెలిపారు. ఈ



అవకాశాన్ని ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో గల్లీ దవాఖాన ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్స్ శాదిక్ పాషా, కలాం భాష సమద్ తబ్రేజ్ మాజీ కౌన్సిలర్ చాంద్ బి కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి అధిష్టానం చూపు బలిజలపైనేనా..?

**- బలిజలకు ఎంపీ సీటు ఇస్తే గెలుపు సాధ్యమే - నంద్యాల జిల్లాలో 2.50 లక్షలకు పైగా బలిజ ఓటర్లు - ఒక్క నంద్యాల నియోజకవర్గంలోనే 70 వేలకు పైగా బలిజ ఓటర్లు - రేసులో నిలిచిన హైకోర్టు అడ్వకేట్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోగిశెట్టి నరసింహారావు**

**ఆంధ్ర ప్రగతి/శిరివెళ్ల, మార్చి 16:** నంద్యాల జిల్లా రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. నంద్యాల జిల్లాలో ముస్లీం ఓట్లుఅధికంగా ఉన్నాయి. దీంతో ఇప్పటికే నంద్యాల అసెంబ్లీ టికెట్ ముస్లీం వర్గానికి చెందిన ఎన్ఎండీ ఫరూక్ కు టీడీపిఅధిష్టానం సీటును కేటాయించింది. నంద్యాల ఎంపీ టికెట్ బలిజ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థికి కేటాయించే పనిలో ఉన్నట్లు తెలిసింది. నంద్యాల జిల్లాలో ముస్లీంల తర్వాత అధికంగా 2.50 లక్షల మంది బలిజ ఓట్లు ఉన్నాయి. ఒక్క నంద్యాల నియోజకవర్గంలోనే 70 వేలకు పైగా బలిజల ఓట్లు ఉన్నాయి. ఇప్పటికే టీడీపీ పార్టీలో చేరిన ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ గోగిశెట్టి నరసింహారావు నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీ టికెట్ను ఆశిస్తున్నారు. నంద్యాల జిల్లాలోని బలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు నంద్యాల ఎంపీ సీటు బలిజలకే కేటాయించాలని టిడిపి అధిష్టానానికి తెలియపరిచారు. ఇటీవలే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి నంద్యాల పార్లమెంట్ లోని పరిస్థితిని వివరించారు. తనకు నంద్యాల ఎంపీ సీటు కేటాయించినట్లయితే తప్పకుండా విజయం సాధిస్తానని తెలిపారు. మరి టిడిపి అధిష్టానం మదిలో ఏముందో, ఎవరిని నియమిస్తుందో వేచి చూద్దాం.



# 10వ తరగతికి పరీక్షలను మాల్ ప్రాక్టీస్ లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం

**- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎక్కడ పేపర్‌లీ కేజీకి గురైనా క్యూఆర్ కోడ్‌తో గుర్తింపు - జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 16:**18 నుండి 30వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లో 10 వ తరగతికి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మీడియా వాయిస్ ద్వారా సమాచారం ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ మార్చి 18 నుండి 30 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. ఈసారి పరీక్షల్లో తప్పిదాలకు అవకాశం లేకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎక్కడ పేపర్ లీ కేజీకి గురైనా... అది ఎక్కడ ఏ పరీక్షా కేంద్రంలో, ఏ రూంలో, ఏ విద్యార్థి ప్రశ్నాపత్రం నుంచి వచ్చిందో సంబంధిత సమాచారాన్ని క్యూఆర్ కోడ్‌తో




తెలుసుకోవచ్చన్నారు. 10 వ తరగతికి సంబంధించి 134 పరీక్షా కేంద్రాల్లో 30,242 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. పరీక్షల నిర్వహణకు 134 మంది చీఫ్ సూపర్డెంట్లు, 134 మంది డిపార్ట్మెంట్ అధికారులు, 32మంది అడిషనల్ డిపార్ట్మెంట్ అధికారులు, 5 ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, 1750 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉండడంతోపాటు ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన ఫర్నిచర్ తో పాటు అత్యవసర మందులతో ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు, పరీక్షా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించామన్నారు. ఉదయం 9:30 గంటల నుండి 12:45 గంటల వరకు నిర్వహించే పరీక్షల్లో విద్యార్థులు ఒక గంట ముందుగానే ఉదయం 8:30 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు హాల్ టికెట్ పై ఉన్న నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి పెన్ను, పెన్సిల్, ఎరేజర్, ఎగ్జామ్ ప్యాడ్ తప్ప సెల్ ఫోన్ లు అనుమతించమన్నారు. కీలకమైన పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పరిశీల వ్రాసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో గ్లోకోమా వారోత్సవాల అవగాహన ర్యాలీ

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 16:** గ్లోకోమా వారోత్సవాలలో భాగంగా నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో నంద్యాల నేత్ర వైద్యుల సంఘం నిర్వహణలో శనివారం గ్లకోమా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ ర్యాలీని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కంటి గ్లోకోమా వలన అంధత్వం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ఈ ర్యాలీ నిర్వహించామని అన్నారు.ఈ సందర్భంగా గ్లోకోమా అవగాహన కరపత్రాలను అతిధులు ఆవిష్కరించారు. ఐఎంఏ జాతీయ సంఘం పిలుపు మేరకు ఐఎంఏ సభ్యులకు గ్లోకోమా స్క్రీనింగ్ పరీక్షలు నంద్యాల పట్టణంలోని నేత్ర వైద్యులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ రామ సుబ్బారెడ్డి ,డాక్టర్ క్రాంతి, డాక్టర్ సంజీవ్, డాక్టర్ అమరావతి, డాక్టర్ కావ్య, డాక్టర్ జగదీష్ ,డాక్టర్ హరిప్రియ తదితరులు నిర్వహించారు.డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి




నయనా కంటి ఆసుపత్రిలో నంద్యాల వైద్యులకు గ్లకోమా స్క్రీనింగ్ పరీక్షలు , ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణకు నిర్వహించడంతో ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా అంధత్వ నివారణ సొసైటీ ప్రభుత్వ నేత్ర వైద్యురాలు డాక్టర్ మాధవి,నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ ఉపాధ్యక్షురాలు డాక్టర్ మాధవి సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు , డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయబాబు, డాక్టర్ నాగసమంత రెడ్డి, డాక్టర్ రవికాంత్ రెడ్డి,మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కల్పన డాక్టర్ సరిత, రోటరీ క్లబ్ అధ్యక్షులు దస్తగిరి, రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు కందుకూరి శ్రీరామమూర్తి, కైలాష నాద్ రెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ రెడ్డి,సోమేశుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయండి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 16:** దేశవ్యాప్తంగా సాధారణ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తక్షణమే అమల్లోకి వస్తుందని... ఈ మేరకు పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు వెల్లడించారు. శనివారం కలెక్టరేట్ లో ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తక్షణ అమలుపై కలెక్టర్ మీడియా వాయిస్ ద్వారా సమాచారం ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ 2024 సాధారణ ఎన్నికల నిర్వహణకు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ వెలువడటం జరుగుతుందన్నారు. మే 13వ తేదీన పోలింగ్, జూన్ 04న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందన్నారు. జిల్లాలో మొత్తం 19,15,235 జనాభాలో 13,76,564 మంది ఓటర్లు




ఉన్నారన్నారు ఇందులో 6,74,362 మంది పురుషులు, 7,01,949 మంది స్త్రీలు, 253 మంది ఇతరులు, 2806 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్టు కలెక్టర్ వెల్లడించారు. ఇందులో 358 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వున్న 1706 పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. 1200 మంది ఓటర్ల నుంచి 135 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. 1343 పోలింగ్ కేంద్రాలలో కాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. సమర్థవంత పోలింగ్ నిర్వహణకు 173 మంది సెక్టోరల్ అధికారులు, మరో 173 మంది పోలీస్ సెక్టోరల్ అధికారులు, 21 మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఉన్న రాజకీయ నాయకుల చిత్రపటాలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని చెప్పారు. 48 గంటల్లో బస్సులపై, బస్ స్టేషన్లలో, పబ్లిక్ ప్రదేశాల్లో ఉన్న అనధికార రాజకీయ పరమైన ప్రకటనలు, ఇతర చిత్రాలను తొలగించాలన్నారు. ప్రభుత్వ వెబ్ సైట్లలో ఉన్న రాజకీయ పరమైన ఫోటోలను కూడా తొలగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

# ఎన్‌డిఎ నుంచి ఎవరు వెళ్లినా వద్దనలేదు

**- తిరిగి వస్తామంటే కాదన లేదు**

**- టిడిపి కూడా వస్తామంటే కాదనలేదు**

**- పొత్తులపై స్పష్టం చేసిన అమిత్ షా**

**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ,మార్చి 16:** టీడీపీ, జనసేనలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరాయి. ఏపీలో త్వరలోనే జరగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ,– తెలుగు దేశం –జనసేన చేతులు కలిపి పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలు సంయుక్తంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీ వైఎస్సార్ సీపీపై పోటీ చేయనున్నాయి. అయితే.. ఆరు సంవత్సరాలకు పైగానే ఎన్డీయే కూటమికి దూరంగా ఉండడం.. ఇప్పుడు ఎన్నికలకు ముందు బీజేపీతో టీడీపీ చేతులు కలిపి ఎన్డీయేలో చేరికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందేహాలకు ఇప్పటి వరకు టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు మాత్రమే సమాధానం చెబుతూ వచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలనను పారదోలేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీతో చేతులు కలిపామని ఆయన వ్యాఖ్యానిస్తూ వస్తున్నారు. 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిన రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటలో నడవాలంటే కేంద్రం సహకారం అవసరమని.. అందుకే బీజేపీతో చేతులు కలిపామని చంద్రబాబు చెప్పారు. అంతేకాదు.. కేంద్రంతో తమకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. అయితే..ఈ విషయంపై ఇప్పటి వరకు బీజేపీ నుంచి ఎవరూ స్పందించలేదు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును మేం ఎన్డీయే కూటమి నుంచి వెళ్లిపోవాలని చెప్పలేదు. ఆయనంతట ఆయనే వెళ్లిపోయారు. తిరిగి మళ్లీ రమ్మని కూడా అనలేదు. ఆయనంతట ఆయనే తిరిగి వచ్చి చేతులు కలిపారు. ఎన్డీయే కూటమిలో ఉన్న ఎవరినైనా మేం కాదనలేదు. వచ్చి కలుస్తామంటే వద్దనలేదు అని అమిత్ షా వ్యాఖ్యానించారు. తాజాగా శుక్రవారం రాత్రి ఓ ప్రధాన వార్తా సంస్థ ఢిల్లీలో నిర్వహించిన కాంక్లేవ్‌లో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. టీడీపీ–జనసేనలతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే జత కట్టడంపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. 2018లో చంద్రబాబు తనంతట తానే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వెళ్లిపోయారని.. అప్పుడు తాము అడ్డు చెప్పలేదని అన్నారు. అయితే.. తమను కాదనుకున్న తర్వాత.. చంద్రబాబు 2019లో జరిగిన ఏపీ ఎన్నికల్లో ఓడిపోయారని షా చెప్పారు. దీంతో ఆయన రియలైజ్ అయ్యారని చెప్పారు. గత అనుభవాల నేపథ్యంలోనే తిరిగి ఎన్డీయే కూటమిలో చేరేందుకు చంద్రబాబు ఆసక్తి చూపించారని అమిత్ షా(ఒపతిబిరబరజీ) చెప్పారు. వస్తామన్న పార్టీకి తాము అడ్డు చెప్పబోమని, అందుకే చేతులు కలిపామని వ్యాఖ్యానించారు. ఇక, ఇదే సమయంలో రాజ్యసభలో వైఎస్సార్ సీపీ అధినేత, సీఎం జగన్ మోహన్‌రెడ్డికి చెందిన ఎంపీలు బీజేపీకి మద్దతుగా అనేక సందర్భాల్లో ఎన్డీయేకి సహకరించారు కదా.. ఇప్పుడు ఆయనపైనే ఎందుకు తలపడుతున్నారన్న ప్రశ్నకు కూడా అమిత్ షా ఆసక్తికర సమాధానం చెప్పారు. పార్లమెంటులో ఓటింగుకు, రాజకీయ పార్టీల మధ్య పొత్తులకు సంబంధం ఉండదు. పార్టీల మద్దతు ద్వారా పార్లమెంటులో ప్రజలే ఓటేస్తారు. ఈ అంచనా మీదే ఎంపీలు ఓటేస్తారు. వైఎస్సార్ సీపీ మాకు అన్ని సందర్భాల్లోనూ అనుకూలంగా ఓటేయలేదు. మూడు సార్లు మా విధానాలను వ్యతిరేకించింది. ఓటింగుకు దూరంగా ఉంది. రాజకీయ పార్టీల మద్దతుతో పొత్తులు ఏర్పడవు. విధానాల పరంగానే ఏర్పడతాయని బీజేపీ నేత అమిత్ షా వ్యాఖ్యానించారు. 2018లో టీడీపీ.. ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలంటూ.. ధర్మ పోరాటాల పేరుతో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఢిల్లీ వేదికగా నిరసనలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య స్నేహ పూరిత వాతావరణం దెబ్బతింది. అప్పటి వరకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న టీడీపీ ఎంపీలు అశోక్ గజపతి రాజు, సుజనా చౌదరిలు రాజీనామా చేశారు.ఈ క్రమంలోనే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ పోరు సాగించింది. ఆ ఎన్నిక ల్లో 3 పార్లమెంటుస్థానాలకు, 23 అసెంబ్లీ స్థానాలకే పరిమిత మైంది. అయితే.. ఆరేళ్ల తర్వాత.. తిరిగి ఇరు పార్టీలకు మధ్య సంధి ఏర్పడింది.

## పోలీసులకు టోపీలు కళ్లద్దాలను పంపిణీ చేసిన సెవెన్ హిల్స్ హాస్పిటల్ అధినేత మారుతి కుమార్



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 16:**మండుటెండల్లో విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్ ను నియంత్రించడం, ప్రజల ప్రాణాలను కాపాడటం చేస్తున్న పోలీసులకు తన వంతు సహాయంగా నిలిచారు నంద్యాల పట్టణంలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్ అధినేత, కాత్యాయిని గ్రూప్ ఆఫ్ మెడికల్స్ యజమాని ఆర్.మారుతి కుమార్. శనివారం నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డిని కలిసి పట్టణ పోలీసులకు టోపీలు, కళ్లద్దాలను అందజేశారు. అనంతరం ఆర్. మారుతి కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండలు విపరీతంగా ఉన్నాయని, సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. అలాంటిది మండుటెండల్లో గంటల తరబడి నిలబడి విధులు నిర్వహించే పోలీసులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది సైతం టోపీలు, కళ్లద్దాలు పంపిణీ చేశామన్నారు. కళ్లద్దాలు, టోపీలను అందించిన ఆర్. మారుతి కుమార్‌ను జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి అభినందించారు.

## ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో స్పందన కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 16:** దేశవ్యాప్తంగా ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని... ఈ మేరకు ప్రతి సోమవారం నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్

**- గతేడాది రెండు డీఏలను మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం**

**ఆంధ్ర ప్రగతి/అమరావతి,మార్చి16:** ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రెండు డీఏలను మంజూరు చేస్తున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది జనవరి 1 నుంచి ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన డీఏ 3.64 శాతం, అలాగే గతేడాది జూలై 1 నుంచి ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన మరో డీఏ 3.64 శాతం మంజూరు చేస్తూ ప్రభుత్వం జారీ ఉత్తర్వుల్లో పేర్కొంది. గతేడాది జనవరి 1 నుంచి ఇవ్వాల్సిన డీఏను ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వారికి రావాల్సిన వేతనాలతో కలిపి అందించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. డీఏ బకాయిల్లో కొంత మొత్తం జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌కు జమ చేయనుంది. డీఏ పెంపు గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ కార్పొరేషన్, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, జిల్లా గ్రంథాలయ సమితి, సవరించిన రెగ్యులర్ స్కేళ్లు పొందుతున్న వర్క్ ఛార్జ్ ఉద్యోగులకు, యూనివర్సిటీ సిబ్బంది, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ యూనివర్సిటీ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, ఎయిడెడ్ పాలిటెక్నిక్ సిబ్బంది, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ సిబ్బందికి డీఏ పెంపు వర్తిస్తుందని ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాలు గతంలో సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగులకు, పెన్షనర్లకు డీఏ పెంచారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య తరపున చైర్మన్ కె.వెంకట్రామిరెడ్డి తెలిపారు. దీంతో రాష్ట్రంలోని పలు ఉద్యోగ సంఘాలు సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలుపాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ANDHRA PRADESH
సత్యమేవ జయతే